



# నవభూమి

## నల్లగొండ

అనుబంధం

06 ఫిబ్రవరి,2025 గురువారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


### అంగరంగ వైభవంగా

# శివపార్వతుల కల్యాణం

- మార్కండేయ స్వామి బ్రహ్మోత్సవాలలో
- అంగరంగ వైభవంగా శివపార్వతుల కల్యాణం
- శివపార్వతుల కళ్యాణి నిర్వహిస్తున్న వేద పండితులు
- కళ్యాణంలో పాల్గొన్న భక్తులు








**భూదాన్ పోచంపల్లి నవభూమి** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో మార్కండేయ స్వామి దేవాలయం 48వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం శివ పంచాయతన యజ్ఞం రుద్రాభిషేకం, మార్కండేయ స్వామి అష్టోత్తర శతనామావళి పూజ కార్యక్రమాలను నిర్వహించగా సాయంత్రం వేళ పద్మశాలి సభా వేదిక ప్రాంగణంలో ముత్యాల పందిరిలో శివపార్వతుల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మ బ్రాహ్మణుల మంత్రోచ్ఛారణల మధ్య కల్యాణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు హాజరై కళ్యాణాన్ని తిలకించారు. ఈ సందర్భంగా భక్తులందరికీ మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ సీతా సత్యనారాయణ, ఉపాధ్యక్షులు భారత ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి అంకం యాదగిరి, సహాయ కార్యదర్శి గుర్రం కృష్ణ, కోశాధికారి ఇంజమూరి యాదగిరి, ధర్మకర్తలు చిక్క వెంకటేష్ ,వనం కృష్ణ , అటిపాముల నాగేష్, జిట్ట చంద్రమౌళి, పెండంపాండు, మెరుగు యతినందం, నక్క రామచంద్రం, బడుగు బలమని ,గుండు జయలక్ష్మి, దొరక పద్మావతి పుట్టబత్తిని శిరీష ,దేవాలయ



ప్రధానఅర్చకులు దోర్నాల కృష్ణ , అర్చక సలహాదారులు రుద్ర పాండురంగ శాస్త్రి, దేవాలయ అర్చకులు మహేశ్వరం ప్రసాద్, బొమ్మ పాండు ,మేకల నరేందర్, చెరుపల్లి భాస్కర్, తదితరులు ఉన్నారు.

### పంచాయతీ వార్డుల అనుబంధ

# ఓటర్ల జాబితాపై అఖిల పక్షం

**మిర్యాలగూడ నవభూమి :-** మిర్యాలగూడ మండలం 46 గ్రామపంచాయతీలలో వార్డుల వారీగా వెలువరించిన అనుబంధ ఓటర్ జాబితా - 2 అభ్యంతరాలపై బుధవారం మిర్యాలగూడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరిగినది. ఎంపీడీఓ ఎం.శేషగిరిశర్మ మాట్లాడుతూ గతంలో మిర్యాలగూడ మండలంలో తొలి జాబితాలో పురుషులు 26,887, మహిళలు 27,574, ఇతరులు7, మొత్తం 54,468 ఓటర్లు ఉండేవారు. అనుబంధ జాబితా ఒకటో, రెండో దశలో కొత్తగా పురుషులు 601, మహిళలు 893, మొత్తం 1494 ఓటర్లు నమోదైనారన్నారు.మొత్తంగా మిర్యాలగూడ మండలంలో పురుషులు 27,488, మహిళలు 28467, ఇతరులు 7, మొత్తం 55962 ఓటర్లున్నారనీ తెలిపారు. జాబితాపై ఏమైనా అభ్యంతరాలున్నచో తెలుపాలని ఎంపీడీఓ కోరారు.సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి ఎం.రవి నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కే.బసవయ్య గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎం.సైదయ్య యాదవ్, బిజెపి మండల అధ్యక్షులు జే.రవికుమార్ , కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణాకర్ రావు పాల్గొన్నారు.



### కాంగ్రెస్తోనే బీసీలకు

# సామాజిక న్యాయం

- ప్రతిపక్షాలపై ఫైర్ అయిన కోదాడ కాంగ్రెస్ నేతలు
- మంత్రి ఉత్తం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలకు పాలాభిషేకం







**కోదాడ ఫిబ్రవరి 5 (నవభూమి ప్రతినిధి)** కాంగ్రెస్ తోనే బీసీలకు సామాజిక న్యాయం జరుగుతుంది అని జిల్లా గ్రంథాలయ చైర్మన్, పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు అన్నారు.బుధవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. భారతదేశంలో ఏ రాష్ట్రం చేయని బీసీ కులగణన కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఉత్తమ్ నేతృత్వంలో బీసీలకు న్యాయం జరిగిందని ..కోదాడ కాంగ్రెస్ సీనియర్ నేతలు హర్షం వ్యక్తం అనంతరం ఉత్తమ్ దంపతులకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది,తెచ్చింది సోనియా గాంధీ అని అన్నారు.గత బిఆర్ఎస్ 10 సంవత్సరాల ప్రభుత్వ పాలనలో బీసీ కులగణన చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ఓర్వలేక తప్పుడు లెక్కలు చూపిస్తున్నారని మండిపడ్డారు. ఒక్కరోజు సర్వే చేసి చేతులు దులుపుకున్న బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వం మూడు నెలల కాలంలో కుల గణన అధికారులతో అంగన్వాడి టీచర్లతో పూర్తిస్థాయిలో నివేదికను అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్, రాజు, సుందరి వెంకటేశ్వర్లు, కట్టబోయిన శ్రీనివాస్, బాబా,సైదుబాబు, శ్రీను, సూర్యనారాయణ, బాగ్దాద్, బ్రహ్మయ్య, షరీఫ్, నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్ఐగా ప్రమోషన్ పొందిన అబ్దుల్ ఖయ్యాం







**కోదాడ ఫిబ్రవరి 5 నవభూమి** పట్టణం లోనీ ట్రాఫిక్ పోలీసు స్టేషన్ నందు హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న అబ్దుల్ ఖయ్యాం ఏ ఎస్ఐ గా పదోన్నతి పొందిన సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ తోటి సిబ్బంది కలిసి బుధవారం అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా కోదాడ ముస్లిం మైనార్టీ నాయకులు అబ్దుల్ ఖయ్యాం ను ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ మౌలాలి, షేక్ అజహర్ బాబా, షేక్ పాసి, మొహమ్మద్ ఇమ్రాన్, అతర్ బాబా, మహమ్మద్ సక్సేనా, చిత్తలూరి అన్వేష్, మీగడ రామరాజు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పొందిన రామారావుకు సన్మానం

**కోదాడ ఫిబ్రవరి 5 నవభూమి:** మండల పరిధిలోని కొమరబండ గ్రామానికి చెందిన మామిడి రామారావుకు వెల్ ఎడ్యుకేషనల్ అండ్ పీస్ కౌన్సిల్ ద్వారా గౌరవ డాక్టరేట్ పొందిన సందర్భంగా కోదాడ ఎలెక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో ఆయనకు బుధవారం సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు సలిగంటి మురళి, పల్లపు శ్రీనివాస్, నకిరికంటి కరుణాకర్ పాల్గొన్నారు.



### రైస్ మిల్లులలో బాయిలర్ మెరుగైన నిర్వహణతో

# ఇంధన సామర్థ్యం పెంపు



డిప్యూటీ డైరెక్టర్ వినోద్ కుమార్, రాజ్ కుమార్



**మిర్యాలగూడ నవభూమి, ఫిబ్రవరి 5:-** బాయిలర్ పనితీరు మెరుగుతో ఇంధన సామర్థ్యం పెరుగుతుందని జాతీయ ఉతోడక మండలి డిప్యూటీ డైరెక్టర్లు పి.వినోద్ కుమార్, పిఆర్.రాజ్ కుమార్ లు అన్నారు. రైస్ మిల్లులలో బాయిలర్ల పనితీరు సామర్థ్యం భద్రతపై అవగాహన గురించి కేంద్ర ప్రభుత్వ వాణిజ్యం పరిశ్రమల మంత్రిత్వ శాఖ (జాతీయ ఉత్పాదక మండలి) నేతృత్వంలో బుధవారం మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో మిల్లుల డ్రైవర్లకు ప్రాంతీయ వర్క్ షాప్ ను నిర్వహించారు.వినోద్ కుమార్, రాజ్ కుమార్ లు మాట్లాడుతూ వివిధ పరిశ్రమలలో బాయిలర్ ప్రాముఖ్యత, పరిశ్రమలలో నిర్వహణ ఉత్తమమైన పద్ధతులను అవలంబించాలని వివరించారు. ఇంధనా దహనాన్ని ఆప్టిమైజ్ చేయడం వ్యర్థ వేడిని పునరుద్ధరించడం వల్ల నష్టాలు తగ్గించడంతోపాటు బాయిలర్ శక్తి సామర్థ్యాన్ని మెరుగుపరచవచ్చని తెలిపారు. స్కేలింగ్ను నివారించడానికి సరైన నీటి శుద్ధి సాధారణ బ్లోడౌన్ విధానాలు అవసరమని తెలిపారు. బాయిలర్ సేఫ్టీ డి వైజ్ ల సరైన నిర్వహణ, అత్యవసర విధానాలు ప్రమాదాలను నివారించడానికి సురక్షితమైన పని, వాతావరణాన్ని నిర్ధారించడానికి ఆపరేటర్ శిక్షణ పొంది ఉండడం అవసరమని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం వల్ల కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని మానవ లోపాలను తగ్గించడంలో ఆటోమేషన్ అధునాతన పర్యవేక్షణ వ్యవస్థలు డిజిటల్ నియంత్రణ పాత్ర తెలుసుకోవచ్చన్నారు. శిక్షణ తరగతులలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, బి.వెంకటరమణ చౌదరి బాబి కోశాధికారి చిల్లంచర్ల శ్రీనివాస్ మిల్లర్లు పాల్గొన్నారు.

### అర్బన్ ల్యాండ్ రికార్డ్స్‌లో భాగంగా మిర్యాలగూడ

# మున్సిపాలిటీలో సర్వే ప్రారంభం



ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాస్



**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 5:-** మిర్యాలగూడ మున్సిపాలిటీలో అర్బన్ ల్యాండ్ రికార్డ్స్ కోసం పైలట్ ప్రాజెక్టుగా డ్రోన్ సర్వే నిర్వహించేందుకు ముందుగా డిఫరెంషియల్ గ్లోబల్ పోసిషనల్ సిస్టమ్ (సెటిలైట్ అనుబంధం)లో ప్రాథమిక సర్వేను ప్రారంభించామని సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. బుధవారం సర్వేలో భాగంగా స్థానిక కార్యాలయంలో ఆర్వీ అసోసియేట్స్ ఏజెన్సీ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి మాట్లాడుతూ రాష్ట్రంలో 10 మున్సిపాలిటీలు సర్వే పైలట్ ప్రాజెక్టు కోసం ఎంపికయ్యాయని తెలిపారు. 14 బృందాలు సర్వేలో ఉంటాయని తెలిపారు. వారికి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, రెవిన్యూ, మునిసిపల్ శాఖ సిబ్బంది సహకరిస్తారని తెలిపారు. సర్వే అనంతరం ప్రస్తుతం రెవిన్యూ రికార్డుల్లో ఉన్న సర్వే నంబర్లు మారి పోతాయని, టీసర్వే నంబర్లు వస్తాయని, అదే విధంగా ఇంటి నంబర్లు కూడ వస్తాయని ఆయన తెలిపారు. పట్టణాన్ని మూడు భాగాలుగా మినిమం సర్క్యూట్, ఓపెన్ సర్క్యూట్, ప్రజెంట్ సర్క్యూట్ గా చేసి బ్లాక్ మ్యాప్ గా చేస్తారని తెలిపారు. ప్రస్తుత పట్టణ విస్తీర్ణం కాకుండా బఫర్ జోన్ కూడ సర్వే తెలుస్తారని తెలిపారు. ప్రాథమిక సర్వే ఫిబ్రవరి నెలాఖరులోగా పూర్తి చేసి మార్చి ఒకటి నాటికి గచ్చిబౌలిలో శిక్షణ పొందిన డ్రోన్ సర్వేయర్లకు తుది సర్వే కోసం నివేదిస్తారని ఆయన తెలిపారు. సర్వే అనంతరం మారిన టీ సర్వే నంబర్లను రిజిస్ట్రేషన్ కార్యాలయానికి అనుసంధానం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్, తహసీల్దార్ ఎన్.హరిబాబు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, డిఇఇ వెంకన్న, టిపిఓ సోమయ్య, టీపిఎస్ అంజయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, ఆర్వీ అసోసియేట్స్ ప్రతినిధి ప్రవీణ్ ఉన్నారు.

# కులగణన నివేదిక తప్పుల తడక.. కొల్లు



**కోదాడ ఫిబ్రవరి 5 నవభూమి** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కులగణన నివేదిక తప్పుల తడక అని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు బుధవారం విమర్శిస్తూ ఓ ప్రకటనలో తెలిపారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రయత్న పూర్వకంగానే కులగణన నివేదికలో బీసీ జనాభాను తగ్గించి చూపారని ఆరోపించారు. కులగణన సర్వే నివేదిక కొండను త్రవ్వి ఎలుకను పట్టినట్లు ఉన్నదని ఎద్దేవా చేసారు. కులగణన సర్వే పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీల రిజర్వేషన్ తగ్గించే కుట్రకు పాల్పడిందని, ఇలాంటి కుతంత్రాలకు స్వస్తి చెప్పకపోతే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయమని చెప్పారు.

# పోచంపల్లి మండలానికి అదనపు బస్సు సౌకర్యాలు కల్పించాలని రవాణా శాఖ మంత్రికి వినతి

### రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కి వినతి పత్రాన్ని అందిస్తున్న కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్



**భూదాన్ పోచంపల్లి నవభూమి** పోచంపల్లి మండలం పట్టణ ములకు అదనపు బస్సు సౌకర్యాలు కల్పించాలని హైదరాబాదులోని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ క్యాంపు కార్యాలయంలో ఆయనని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్ కలిశారు .ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అందజేసిన లేఖను మంత్రి పొన్నం ప్రభాకర్ రెడ్డికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మంత్రితో మాట్లాడుతూ పోచంపల్లి మండలం టూరిజం ఉన్న నేపథ్యంలో వాటికి సరైన బస్సు సౌకర్యాలు లేక ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే పోచంపల్లి టు దిల్సుఖ్నగర్ షటిల్ బస్సులు రెండు బస్సులను వెంటనే ఏర్పాటు ఆయన తెలిపారు, దీనితోపాటు యాదగిరిగుట్ట , భువనగిరి ముగ్ధంపల్లి, పెద్ద రావులపల్లి, ఇంద్రియాల శివ రెడ్డి గూడెం గ్రామాలతో పాటు కనుముకుల మీది నుండి చౌటుప్పల్ షటిల్ బస్సులు నడపాలని ఆయన వారికి తెలిపారు కాగానిత్యం గ్రామాలలో నుండి అనేకమంది విద్యార్థులు హైదరాబాదుకు వెళ్లి చదువుకుంటున్న నేపథ్యంలో దిల్సుక్నగర్ టు వయా కనుముకుల వంకమామిడిం సంగం గ్రామాల మీదుగా వెంటనే బస్సు సౌకర్యాలను కల్పించాలని ఆయన వారిని కోరారు. వీరితోపాటు అంబరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పూడి పోయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మ్యాన్ హోల్స్ నిర్మించి ప్రారంభిస్తాం

### ప్రజారోగ్య శాఖ ఎస్ఇ వెంకటేశ్వర్లు





**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 5:-** మిర్యాలగూడ పట్టణంలో కోదాడ - జడ్చర్ల హై వే నిర్మాణంలో సందర్భంగా కనిపించకుండా పోయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మ్యాన్ హోల్స్ వెలికి తీసే పనులను ప్రజారోగ్య శాఖ బుధవారం చేపట్టింది. రోడ్డు నిర్మాణ సమయంలో హై వే అధికారులు నీటి సరఫరా పైప్ లైన్లు, బిఎస్ఎన్ఎల్ కేబుల్స్, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మ్యాన్ హోల్స్, పైపు లు ధ్వంసమయ్యాయి. అండర గ్రౌండ్ డ్రైనేజ్ మ్యాన్ హోల్స్ ధ్వంసం, కనిపించకుండా పోయాయి. వీటిని తిరిగి కనుగొని నిర్మాణం చేసేందుకు ప్రజారోగ్య శాఖ మెటల్ డిటెక్టర్ కనుగొంటున్నామన్నారు. సుమారు 10 నుండి 20 వరకు మ్యాన్ హోల్స్ ఉంటాయని పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణ సమయంలో మున్సిపల్ అధికారులు పట్టించుకొని కారణంగా పూడి పోయాయని సూపరింటెండెంటింగ్ ఇంజనీర్ ఎస్.వెంకటేశ్వర్లు అన్నారు. అదేవిధంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కింద తాళ్లగడ్డ వద్ద నిర్మించిన మురుగు నీటి శుద్ధి ప్లాంట్ (ఎస్టీపీ) పరిశీలించి మాట్లాడుతూ త్వరలో ప్రారంభిస్తామన్నారు. రెండో 6 ఎంఎల్డి ఎస్టీపినీ త్వరలో నిర్మిస్తామని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ను మరో 90 కిలో మీటర్ల మేర నిర్మించనున్నట్టు తెలిపారు. మిర్యాలగూడ పట్టణానికి మరో 10 ఎంఎల్డి సామర్థ్యం కలిగిన నీటి సరఫరా కోసం 90 కోట్లతో పనులు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యనారాయణ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మనోరమ, వెంకన్న ఎఇఇ సాయితేజ, సైట్ ఇంజనీర్ దాసు, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం రాకుండా చేసిన ఫీల్డ్ అసిస్టెంట్‌ను తొలగించాలి

### ఉపాధి కూలీలు







**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 5:-** తమకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం రాకుండా పోయిందని, ఫీల్డ్ అసిస్టెంట్ పై చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ మండలం బాదలాపురం గ్రామ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డులున్న కూలీలు మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ ముందు ఆందోళన చేసి తహసిల్దార్ ఎన్.హరిబాబు, ఎంపిడిఓ ఎం. వినతిపత్రాలు బుధవారం సమర్పించారు. తాము ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు కలిగి ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ తమను పథకం కింద చేర్చ లేదని, పనులు కూడా కల్పించడం లేదని ఫిర్యాదు చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ గా ను తొలగించాలని కోరారు. కార్యక్రమంలో కూలీలుమేడి మరియమ్మ, ఏ.విజయమ్మ, రూప, శిరీష, సంతోషము,సరోజన, ఇద్దమ్మ, శౌరమ్మ, వెంకమ్మలున్నారు.

# క్యాన్సర్‌పై అవగాహన పెంచుకోవాలి

**భువనగిరి నవభూమి :** ప్రాణాంతక క్యాన్స ర్ మహమ్మారిపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని డిప్యూటీ డీఎంహెచ్‌వో శిల్పిని అన్నారు. మంగళవారం బీబీనగర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా క్యాన్సర్ నివారణకు సం బంధించిన కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గుట్కా మద్యపానం, దూమపానానికి దూరంగా ఉండి క్యాన్సర్‌ను తరిమికొట్టాలన్నారు. ప్రజలు ఆరోగ్య అలవాట్లు, ఆహారంపైన శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఆరోగ్యకరమైన అలవాట్లతో వివిధ రకాల వ్యాధులతోపాటు క్యాన్సర్‌ను కూడా దరిచేరకుండా జాగ్రత్త పడవచ్చన్నారు.నోటిక్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, గొంతు సర్వైకల్, గర్భాశయ క్యాన్సర్‌లు గుట్కా, దూమపానం, మద్యపానం సేవించడంవల్ల క్యాన్సర్‌కు దారి తీస్తాయన్నారు. క్యాన్సర్ నిరోధకానికి హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందుబాటులో ఉందని, 16 నుంచి 60 ఏళ్లు గల ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించుకోవాలన్నారు. వైద్యసిబ్బంది గ్రామీణ ప్రాంతాల ప్రజలకు క్యాన్సర్‌పై అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా భువనగిరి మండలం బొల్లేపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో జరిగిన సమీక్ష సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో బీబీనగర్‌లో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మౌనికరెడ్డి, ఎంఎల్‌హెచ్‌పీ వైద్యులు డాక్టర్ సుష్మా, భవాని, మన్మోహన్, జ్యోత్స్న, పీహెచ్ఎన్ ఆరోగ్యమ్మ, హెల్త్ సూపర్‌వైజర్ పద్మ, శాంతకుమారి, భువనగిరిలో వైద్యాధికారి యామిని, శృతి, సిబ్బంది సురేశ్, జేవీఎన్ రెడ్డి, మురళీ, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

